క్లుప్తంగా

మార్కెట్‌లో రైతులకు గిట్టుబాటు ధర



రైతులు, కమీషన్‌దారులను సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రవంతి

తిరుమలగిరి : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు గిట్టుబాటు ధర అందుతుందని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని ప్రవంతిసతీష్‌కుమార్ అన్నారు. తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఈ–నామ్ ఏడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం రైతులను, కమీషన్‌దారులను, ఖరీదుదారులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ సురేష్‌కుమార్, సూపర్‌వైజర్ అల్తాఫ్, డైరెక్టర్లు యాకూబ్‌నాయక్, లింగయ్య, తిరుమని యాదగిరి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

జార్జిరెడ్డి ఆశయాలు కొనసాగిద్దాం

దురాజ్‌పల్లి : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం వ్యవస్థాపకుడు, ఉస్మానియా అరుణతార జార్జిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దామని సంఘం డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ పిలుపునిచ్చారు. శుక్రవారం జార్జిరెడ్డి 51వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మహేష్, రాజు, శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

భానుపురి : సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థలు ముందుండాలని డీఎస్పీ నాగభూషణం అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కృష్ణ టాకీస్ సమీపంలో బోనగిరి రామ్మూర్తి, భాగ్యలక్ష్మిల జ్ఞాపకార్థం వారి కుమారుడు బోనగిరి విజయకుమార్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్‌ఎస్ నాయకులు గండూరి కృపాకర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, సుమన్ యువసేన జిల్లా అధ్యక్షుడు గుండా వెంకన్న, ఆర్యవైశ్య సంఘం నాయకులు తోట శ్యాంప్రసాద్, వాసా మనోహర్ గుప్తా, గుండా రమేష్, గోపారపు రాజు, తాళ్లపల్లి రామయ్య, బొల్లం సురేష్, గుడిపాటి రమేష్, బెలిదే శ్రీనివాస్, పసుపర్తి కృష్ణమూర్తి, మిర్యాల సుధాకర్, కారంశెట్టి రఘు, కక్కిరేణి చంద్రశేఖర్, భేలిదే శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి భూమిపూజ



తిరుమలగిరి : విగ్రహ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని నందాపురంలో అంబేడ్కర్ విగ్రహ నిర్మాణం కోసం శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ వార్డు అధ్యక్షుడు కన్నెబోయిన లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ భూక్యా యాకూబ్, ఎర్ర నర్సయ్య, అవిలయ్య, మల్లయ్య, సోంమల్లు, సోమన్న, యాదగిరి, భిక్షం, శేఖర్, శోభన్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలి



చివ్వెంల : అంబేడ్కర్, పూలే విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీపీ, తదితరులు

చివ్వెంల : యువత జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకొని, భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఎంపీపీ ధరావతు కుమారి బాబునాయక్ అన్నారు. శుక్రవారం బి.చందుపట్ల గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలను ఆవిష్కరించి మాట్లాడారు. దేశ అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయులను స్మరించుకుంటూ, వారి విగ్రహాలు ఏర్పాటు చేయడం ఆనందకరమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు భుక్యా సంజీవ్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

చిలుకూరు : మండల కేంద్రంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు శుక్రవారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అలాగే మండల పరిధిలోని బేతవోలులో సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతి వేడుకలు

అంబేడ్కర్ జయంతి వేడుకలను సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, పట్టణాలు, గ్రామాల ప్రధాన సెంటర్లలో నాయకులు, ప్రజాప్రతినిధులు అంబేడ్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి అంబేడ్కర్ చేసిన సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేట టౌన్ : పట్టణంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు



తుంగతుర్తిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, తదితరులు



దురాజ్‌పల్లి : సూర్యాపేటలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



దురాజ్‌పల్లి : సూర్యాపేటలో నివాళులర్పిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు



దురాజ్‌పల్లి : సూర్యాపేటలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



నూతనకల్ : అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



భానుపురి : అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు



అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, తదితరులు



తిరుమలగిరిలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



దురాజ్‌పల్లి : సూర్యాపేటలో సీపీఐ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు



నాగారంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ, తదితరులు



ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న తహసీల్దార్, సిబ్బంది



మద్దిరాలలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తాడోజు శ్రీకాంత్‌రాజ్



ఆత్మకూర్ (ఎస్) : ఏపూరు తండాలో నివాళులర్పిస్తున్న సర్పంచ్, తదితరులు



భానుపురి : అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



పెన్‌పహాడ్‌లో నివాళులర్పిస్తున్న ఎంపీపీ, తదితరులు



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చివ్వెంల : బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న న్యాయవాదులు



అర్వపల్లిలోని వై జంక్షన్‌లో..



తిరుమలగిరి మార్కెట్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ ప్రవంతి



తుంగతుర్తిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తిరుమలప్రగడ అనురాధ



భానుపురి : చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు



తిరుమలగిరి : తొండ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ స్నేహలత



నాగారం తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న డీటీ షాహిన్‌బేగం



పెన్‌పహాడ్ : అనంతారంలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ అనితఅంజయ్య, సర్పంచ్, తదితరులు

అన్నదానం ఏర్పాటు

భానుపురి : సమాజంలో ఆకలితో అలమటించే అనాథలకు అండగా నిలబడటమే అంబేడ్కర్ సిద్ధాంతమని, దాన్ని లయన్స్ క్లబ్ తూచా తప్పకుండా అమలు చేస్తోందని లయన్స్ క్లబ్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ రమేష్ చంద్ర, ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ యాతాకుల రాజయ్య మాదిగ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులు, బంధువులకు అల్పాహారం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఉప్పల రాజేంద్రప్రసాద్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు వీరస్వామి, బోడ శ్రీరాములు, బొజ్జ సైదులు, కనుకుంట్ల వెంకన్న, మారపల్లి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా జై భీం యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం 1000 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో జై భీం యూత్ అధ్యక్షుడు గిరి, ఉపసర్పంచ్ వల్లాల రమేష్, తాటిపాముల జలేందర్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, దాసరి సోమయ్య, పద్మ, శ్రీనివాస్, రాంబాబు, నాగరాజు, రాంబాబు, విజయ్, మధుకర్, బయ్యన్న, కృష్ణమూర్తి, అక్కులు, విష్ణు, మధు, నవీన్, శివ, మహేష్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : అంబేడ్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని తొండ గ్రామంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, గ్రామ సర్పంచ్ నెమురుగొమ్ముల శాతవాహనరావు, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.రఘునందన్‌రెడ్డి, ఎస్‌ఐ వి.శివకుమార్, గోపాల్‌రెడ్డి, అంజయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

అధికారిక కార్యక్రమంలో రాజకీయం తగదు

దురాజ్‌పల్లి : ప్రభుత్వపరంగా అధికారికంగా రాజకీయాలకు అతీతంగా నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో ఒక పార్టీని పొగుడుతూ, వచ్చే ఎన్నికల్లో అత్యధిక ఓట్లు వేయాలని మాట్లాడటం తగదని బీసీ సంఘం నాయకుడు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చలమల్ల నరసింహ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వపరంగా జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో సీపీఎంకు చెందిన నాయకులు మంత్రి జగదీశ్‌రెడ్డికి మళ్లీ ఓట్లు వేసి గెలిపించాలని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ఈ విషయంపై స్పందించాలని, మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంటి వీరేందర్, సీనియర్ నాయకుడు తుక్కాని మన్మథరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పల్స మన్సూర్ గౌడ్, బీజేపీ జిల్లా దళిత అధ్యక్షుడు వల్దాసు ఉపేందర్, బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షుడు ఎండీ అబిద్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రవేశ పరీక్ష

మునగాల : మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2023 –24వ విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశానికి ఆదివారం పరీక్ష నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మద్దూరి సాయిఈశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 7, 8, 9, 10 తరగతులలో ఖాళీ సీట్లకు కూడా ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి 12 వరకు ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష, 2 గంటల నుంచి 4 గంటల వరకు 7, 8, 9, 10 తరగతుల్లో సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను మీసేవ కేంద్రంలో డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షకు హాజరుకావాలని సూచించారు.

విగ్రహావిష్కరణకు తరలిన నాయకులు

అర్వపల్లి : హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సభకు వెళ్లే మండల వాసుల బస్సును ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, తహసీల్దార్ పి. యాదగిరిరెడ్డి, ఎంపీఓ ఉపేందర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ ఆర్. జలేందర్ రావు, ఆర్‌ఐ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : హైదరాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెళ్తున్న బస్సును ఎస్‌ఐ రజాక్ జెండా ఊపి ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రనిధులు పాల్గొన్నారు.

నూతనకల్ : హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సభకు మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి శుక్రవారం ప్రజలు తరలివెళ్లారు. సభకు తరలివెళ్తున్న బస్సును ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీఓ ఇందిర, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్ : విగ్రహావిష్కరణ సభకు వెళ్తున్న బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : హైదరాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మండలం నుంచి దళిత సంఘాల నాయకులు, దళితులు శుక్రవారం తరలివెళ్లారు. హైదరాబాద్ వెళ్తున్న వాహనాలను మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, తహసీల్దారు పుష్ప జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మర్ల చంద్రారెడ్డి, ఆత్మకూరు సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి, దళిత సంఘాల నాయకులు కోడి రవికుమార్, దానియేల్, బొడ్డు మల్సూర్, వెంకన్న, బొడ్డు జాని తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషిచేస్తా

కోదాడరూరల్ : ఎర్రవరంలో నూతనంగా నిర్మిస్తున్న దూళ్లగుట్ల శ్రీ బాల ఉగ్రనరసింహస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు లక్ష్మీనరసింహమూర్తి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. గ్రామస్తులు కలిసికట్టుగా దాదాపుగా రూ.6 కోట్ల వ్యయంతో ఆలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు.

దరఖాస్తుకు రేపు చివరి గడువు

చిలుకూరు : మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 16 చివరి తేదీ అని మండల పరిధిలోని ఎంజేపీ బీసీ బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్, ఎంజేపీ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయ అధికారి గజ్జెల అన్నపూర్ణ శుక్రవారం తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతి

చిలుకూరు : బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తయినా తమను రెగ్యులర్ చేయకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం మూడవరోజు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చిలుకూరులో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

రంగస్థల కళాకారుడికి ఘన సన్మానం

మునగాల : బీఆర్.అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని నర్సింహాపురంలో నిర్వహించిన వేడుకలలో ప్రముఖ రంగస్థల కళాకారుడు గుంటి పిచ్చయ్య అంబేడ్కర్ వేషధారణలో అలరించారు. దీంతో ఆయనను నర్సింహాపురం గ్రామ ఇన్‌చార్జ్ సర్పంచ్ కారింగుల నాగమణి, సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

నూతనకల్ : రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, తహసీల్దార్ ఎండీ జమీరుద్దీన్, ఎంపీడీఓ ఇందిర, ఏపీఎం కర్నాకర్, ఏపీఓ మామిడి శ్రీరాములు, చూడి లింగారెడ్డి, తాడూరి లింగయ్య, బద్దం ప్రశాంత్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, బద్దం వెంకటరెడ్డి, కళ్లెం సునీత తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెం, పర్సాయపల్లి, అర్వపల్లి, బొల్లంపల్లి, కుంచమర్తి, కాసర్లపహాడ్ గ్రామాల్లో సెర్ప్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. అలాగే రామన్నగూడెంలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఏపీఎం మల్లేష్, సీఈఓ మేడెబోయిన రామస్వామి, సర్పంచ్‌లు బైరబోయిన సునీతారామలింగయ్య, ఉగ్గం ఉపేంద్రలింగరాజు, కుంభం ఉషారాణినాగరాజు, పుప్పాల శేఖర్, దబ్బేటి జ్యోతిరాణి, దానం సుజాత, ఎంపీటీసీలు కనుకు పద్మశ్రీనివాస్, రాచకొండ గీతసురేష్, గోసుల విజయ్‌కుమార్, కొప్పుల సోమిరెడ్డి, పెద్ది శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్లు, సీసీలు, వీఓఏలు, కేంద్రాల నిర్వాహకులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.



నూతనకల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని ఏపూరు, కందగట్ల గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి మాట్లాడారు. పీఏసీఎస్, ఐకేపీల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఈ కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు సానబోయిన రజిత, ముద్దం శేషమ్మ, ఎంపీటీసీ దామిడి మంజుల, తహసీల్దార్ పుష్ప, ఏపీఎం మంజుల, రైతులు కానాల మల్లారెడ్డి, అవిరె పద్మ, సంఘ బంధం సభ్యులు పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి

నాగారం : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వర్ధమానుకోట గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిని శోభలింగమల్లు, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ యానాల ఇంద్రసేనారెడ్డి, సీఈఓ రామస్వామి, డైరెక్టర్లు నజీర్, కోట సోమలింగం, సుందర్, పెద్దిశ్రీను, నాయకులు ఈరేటి అంజయ్య, బండగొర్ల ఎల్లయ్య, సోమయ్య, సోంమల్లు, సిబ్బంది మేడబోయిన సైదులు, రైతులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో ధాన్యం కాంటా వేస్తున్న ఎంపీపీ రేణుక, జెడ్పీటీసీ వీరప్రసాద్

దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

పెన్‌పహాడ్ : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాచారం గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని కల్లాల వద్దనే ఆరబెట్టి, తాలు లేకుండా తీసుకొచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లక సైదమ్మబొబ్బయ్య, ఎంపీటీసీ నాగునాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, మండల వ్యవసాయ అధికారి బి. కృష్ణసందీప్, ఏపీఎం అజయ్‌నాయక్, ఏపీఓ రవి, వెలుగు సీసీలు ఐతరాజు చెన్నయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్ (ఎస్) : ఏపూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సత్యనారాయణరెడ్డి



నాగారం : వర్ధమానుకోటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్



అర్వపల్లి : రామన్నగూడెంలో..